# ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంది

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**శెనార్తి మీడియా, కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రా జ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువల కు కట్టుబడి పనిచేస్తోంది అని అన్నారు.

**సమాజంలో సౌహార్ద వాతావరణం ప్రోత్సహించాలి..**

రంజాన్ మాసంలో ముస్లింలు సమాజం మేలుకై ఉపవాస దీక్ష పాటిస్తూ ప్రార్థనలు చేస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఇలాంటి పండుగలు మరింత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదే శించారు. ముఖ్యమంత్రి రేవంత్ ఒడ్డి ఈ నెల 25న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ విందులో పాల్గొంటారని వెల్లడించారు.

**కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..**

కరీంనగర్ జిల్లా అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని, జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు అనేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కోసం నిరంతరం కృషి చేస్తుందని, ముస్లిం సోదరులు రాష్ట్ర



శాంతి, సమగ్రాభివృద్ధి కోసం ప్రార్థించాల ని కోరారు.

**భావసౌహార్ధానికి కేరాఫ్ కరీంనగర్..**

కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో భేదభావాలు లేకుండా అన్ని మతాల వారు కలిసిమెలిసి ఉంటా రని తెలిపారు. రంజాన్ సందర్భంగా అన్ని ఈద్గాలు,మసీదుల వద్ద అవసరమైన ఏర్పా ట్లు చేయనున్నట్లు చెప్పారు. పోలీస్ కమి షనర్ గౌస్ ఆలం ముస్లింలకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి సౌహార్ద వాతావరణం కొనసాగించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమ టిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ ఐపీఎస్ వసుంధర, ఆర్డీవో మహేశ్వర్, టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రావు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి కృషి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- హుస్నాబాద్ అభివృద్ధిపై సమీక్ష




**శెనార్తి మీడియా, కరీంనగర్ :** హుస్నాబాద్ నియోజక వర్గ అభివృ ద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమ కొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, మండల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వేస వి కాలా న్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**తాగు నీటి సమస్యపై తక్షణ చర్యలు**

ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో తాగునీటి ఇబ్బందుల పరిష్కారానికి ధర్మసాగర్ నుండి పైప్‌లైన్ వేయడానికి మంత్రి వెంట నే రూ. 20 లక్షలు మంజూరు చేశారు. గ్రామాల్లో తాత్కాలిక బావులు, బోర్లను తీసుకుని మో టార్లు ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని మెరుగుపర్చాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ సమస్యల పరిష్కారా నికి ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని అన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లలో పారదర్శకత**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో, హుస్నాబాద్ నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యా యి. లబ్దిదారుల ఎంపిక పారదర్శ కంగా జరిగేలా చర్యలు తీసుకోవాల ని మంత్రి అధికారులను ఆదేశించా రు. ఇళ్ల లేని పేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందులో రాజకీయ ప్రేరణ లేకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

**రేషన్ సరఫరాలో కొత్త మార్పులు**

ఉగాది నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించారు. లబ్దిదారులకు కచ్చితంగా సన్న బియ్యం అందాల్సిం దిగా ఆదేశాలు ఇచ్చారు. కొత్త రేష న్ కార్డుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేసి, అర్హులకు త్వరగా కార్డులు అందించాలని చెప్పారు.

**రాజీవ్ యువ వికాసం పథకానికి విశేష స్పందన..**

యువత కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆర్థికంగా అభివృద్ధి కల్పించేందుకు 50 వేల నుండి 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక స హాయాన్ని అందించను న్నట్లు తెలి పారు. గ్రామాల్లో ఈ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.

**రైతులకు ఊరటనిచ్చే నిర్ణయాలు..**

వడ్ల కొనుగోలు ప్రక్రియలో రైతు లకు ఇబ్బందులు కలగకుండా అధి కారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వడ్ల తూకంలో అక్ర మాలకు పాల్పడితే చర్యలు ఉంటా యని హెచ్చరించారు. ప్రతి కొను గోలు కేంద్రంలో తాగునీరు, విద్యుత్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

**ప్రజా సంక్షేమమే లక్ష్యం..**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను నియోజకవర్గంలో సమ–ర్థవంతంగా అమలు చేయడాని కి అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. ఈ సమీక్షలో మూడు జిల్లాల అడి షనల్ కలెక్టర్లు, మండల అధికా రులు, పంచాయతీ సెక్రటరీలు పా ల్గొ న్నారు. హుస్నాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు.

# ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడి ఒకరికి గాయాలు

**శెనార్తి మీడియా,శంకరపట్నం :**



మండలంలోని అర్కండ్ల గ్రామానికి చెందిన చర్ల ఓదెలు చింతకాయ దులపడానికై తమ ఇంటి ముందు ఉన్న చెట్టు ఎక్కి చింతకాయ కోస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి పడడంతో అతడి చాతికి బలమైన దెబ్బ తగిలి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిగా మారిన క్రమంలో కుటుంబ సభ్యులు వెంటనే 108 కి ఫోన్ చేయగా, 108 సిబ్బంది ఈఎంటి గూడూరు సతీష్ రెడ్డి, పైలెట్ ఖాజా ఖలీలుల్లా ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందిస్తూ, కరీంనగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# యువత భగత్ సింగ్ అడుగుజాడలో నడవాలి

**శెనార్తి మీడియా,శంకరపట్నం :**




యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడిచి ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు అన్నాడు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద భగత్ సింగ్ 94వ వర్ధంతి నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశభక్తికి, త్యాగానికి, లౌకిక విలువలకు, ఉత్తమ ఆదర్శాలకు భగత్ సింగ్ ప్రతీక గా నిలిచాడని, దేశం కోసం తాను 24వ ఏటనే తమ జీవితాన్ని బలిదానం గావించాడని ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మైదం శెట్టి యుగేందర్,చక్రపాణి, రవీందర్, వెంకటేష్, శ్రీనివాస్, ఐలయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.